ప్రజాశక్తి

మంగళవారం 1 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఎక్కడ పనులు అక్కడే !

- ఆర్ అండ్ బి రోడ్ల పనులు నిలిపివేత
- మొత్తం 11 పనులకు మూడేళ్లలో పూర్తయినవి 5 మాత్రమే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు అవసరమైన మౌలిక వసతులను నిర్లక్ష్యం చేస్తున్నాయి. 2022 సంవత్సరంలో సెంట్రల్ రోడ్డు ఫండ్ (సిఆర్ఎఫ్)తో చేపట్టిన రహదారి భవనాలశాఖ (ఆర్ అండ్ బి) రోడ్ల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం సమస్యగా మారింది. ఈ స్కీంలో నిధుల లభ్యతకు అవకాశం లేకపోవడంతో తాజాగా రోడ్డు వర్కులను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో కీలక రోడ్లకు సంబంధించిన ఎక్కడ అభివృద్ధి పనులు అక్కడే నిలిచిపోయాయి. కృష్ణాజిల్లాలో ఈ నిధులతో 11 రోడ్లు అభివృద్ధి చేయాల్సి ఉండగా మూడేళ్ల కాలంలో ఐదు రోడ్లను మాత్రమే అభివృద్ధి చేశారు. మూడు రోడ్ల వర్కులు అసంపూర్తిగానే జరిగాయి. మిగిలిన మూడు రోడ్ల వర్కులు అసలు ప్రారంభించలేదు. మరోపక్క పూర్తయిన వర్కులకు బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది.

గన్నవరం-మానికొండ రూ.8 కోట్ల 92 లక్షల 31 వేలు, తేలప్రోలు-వుయ్యూరు- వల్లూరు రోడ్డు రూ.21 కోట్ల 07 లక్షల 53 వేలు, మచిలీపట్నం-కమ్మవారిచెరువు రూ.8 కోట్ల 25 లక్షల 33 వేలు వర్కులు చేయాల్సి ఉంది. మొత్తం రూ.38 కోట్ల 25 లక్షల 17 వేల విలువైన వర్కుల్లో అత్యధిక భాగంలో రోడ్డు విస్తరణ పనులు జరిగాయి. పాక్షికంగా పనులు చేయాల్సి ఉంది. గన్నవరం -పుట్టగుంట రూ.24 కోట్ల 49 లక్షల .62 వేలు, ఉప్పులూరు-మద్దూరు రోడ్డు రూ.14 కోట్ల 67 లక్షల 58 వేలు, వీరవల్లి-వట్టిగూడిపాడు 20 కోట్ల 94 లక్షల 87 వేలు వర్కులు పూర్తిగా నిలిచిపోయాయి. సిఎంఎఫ్ స్కీంను రద్దు చేయడంతో ఈ వర్కులు పూర్తికి ఇతర స్కీంల్లో రూ.60 కోట్ల 12 లక్షల 7 వేలు కేటాయించాల్సి ఉంది. నిలిచిన అభివృద్ధి పనుల పూర్తికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పనులు పూర్తయినా అందని బిల్లులు

గుడివాడ-కంకిపాడు రోడ్డు అగ్రిమెంట్ కాంట్రాక్టు రూ.17 కోట్ల 69 లక్షల 50 వేలు, కైకలూరు, కోరుకొల్లు రోడ్డు 9 కోట్ల 88 లక్షల 11 వేలు, వేలేరు -బొమ్ములూరు 16 కోట్ల 95 లక్షల 22 వేలు, వడ్లమన్నాడు-పెదలంక రోడ్డు రూ.9 కోట్ల 12 లక్షల 85 వేలు, నాగాయలంక-కోడూరు రూ.12 కోట్ల 61లక్షల 52 వేలు మొత్తం రూ. 66 కోట్ల 27 లక్షల 20 వేలు విలువైన వర్కులు పూర్తయ్యాయి. పూర్తయిన రోడ్ల వర్కులకు సంబంధించి కాంట్రాక్టర్‌లకు రూ.90 కోట్ల 66 లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిల్లులు సకాలంలో అందుతాయని కాంట్రాక్టర్లు ఆశించారు. అయితే తొమ్మిది నెలలైనా నిధులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

జీవితాంతం సమాజం కోసమే పనిచేస్తా

ఉగాది వేడుకల్లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గన్నవరం

జీవితాంతం సమాజం కోసం పని చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆదివారం ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సిఎం ఉగాది వేడుకలను ప్రారంభించారు. అనంతరం ట్రస్ట్ ప్రాంగణంలోని స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను సందర్శించి అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఔషధాల తయారీ శిక్షణ నైపుణ్య కేంద్రాన్ని ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఉగాది వేడుకల్లో సిఎం మాట్లాడుతూ పండుగలు అనేవి మన దేశ సంస్కృతి, వారసత్వంలో భాగమని, ఏ దేశంలో లేని కళలు, సంప్రదాయాలు మన దేశంలోనే ఉన్నాయన్నారు. వెంకయ్యనాయుడు రాష్ట్రం, దేశం, సమాజం గురించి తపనపడే వ్యక్తి అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని చెప్పారు. ఒక ట్రస్ట్ నడపడం అంత తేలికైన వ్యవహారం కాదని, స్వర్ణ భారత్ ట్రస్ట్‌ను మహిళ అయిన దీపా వెంకట్ నడుపుతున్నారంటే అభినందించాలని చెప్పారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖశాంతులతో భవిష్యత్తు వైపు నడవాలని, ప్రపంచాన్ని శాంతియుతంగా పరస్పరం సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో స్వర్ణ భారత్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ యువతకు వివిధ విభాగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణఇస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. తొలుత కుమారి హిమాన్సీ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఉగాది పండుగ విశిష్టతను చాటి చెప్పగా, సుప్రసిద్ధ ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, సుజనాచౌదరి, ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాసరావు, మేనేజింగ్ ట్రస్టీ ఐ దీపావెంకట్, ప్రెసిడెంట్ మండవ ప్రభాకరరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, స్వర్ణ భారత్ ట్రస్ట్ సభ్యులు మైనేని రాజయ్య, టి అశోక్, చుక్కపల్లి ప్రసాద్, పరదేశి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు కుటుంబ సభ్యులు దుర్మరణం

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- మోపిదేవి గుడికి వెళుతుండగా ప్రమాదం

వార్త మెయిన్‌లో

మృతిచెందిన భార్యాభర్తలు, మనుమరాలు

జగ్గయ్యపేటలో రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న ముస్లిములు

వార్త 6లో

వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలని నిరసనలు

భక్తిశ్రద్ధలతో రంజాన్

ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో వందలాది మంది పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు చెప్పారు.

...వార్తలు లోపలి పేజీల్లో

పెన్షన్ల పంపిణీకి రూ.98.11కోట్లు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ.98.11 కోట్లు విడుల చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషి చేయాలని కలెక్టర్ డా.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా

చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

బుద్ధవరం ఉప సర్పంచ్ అక్రమ వసూళ్లపై వీడియో వైరల్

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం బుద్ధవరం ఉప సర్పంచ్, వైసిపి నాయకుడు వేల్పుల వెంకట బసవరావు అక్రమ వసూళ్ల దందా వ్యవహారాలపై వీడియో సోషల్ మీడియాలో ఆదివారం వైరల్ అయ్యింది. ఆయన వ్యవహారం బుద్ధవరం, దావాజీగూడెం, అల్లాపురం, కేసరపల్లి గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. బసవరావు పంచాయతీ పదో వార్డు సభ్యుడైన కుప్పాల పుల్లారావు, పలువురు వైసిపి కార్యకర్తలతో కలిసి విజయవాడ, గుంటూరు, ఏలూరు, భీమవరం, ఇతర జిల్లా కేంద్రాలను వసూళ్లకు ఎంచుకున్నట్లు చెబుతున్నారు. మహాత్మాగాంధీ ట్రస్టు పేరుతో ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, వ్యాపారులు, రాజకీయ ప్రముఖుల వద్దకు వెళ్లి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు చందా రాయాలని ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తాను సేవా కార్యక్రమాలు చేస్తానని, చందా రాయాలని డిమాండ్ చేస్తున్న వీడియో తాజాగా బయటకు వచ్చింది. గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై దాడి కేసుతోపాటు ఇతర కేసుల్లోనూ వేల్పూరి బసవరావు నిందితుడిగా ఉన్నారు. బసవరావు వ్యవహారంపై గన్నవరం ఎంఎల్‌ఎ యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

స్కేటింగ్‌లో జెస్సిరాజ్, ఆశిష్ ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి

తైవాన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల్లో గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు పతకాలు సాధించారు. వీరిలో

ఒకరు భారత ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు గ్రహీత మంగళగిరికి చెందిన మాత్రపు జెస్సిరాజ్ కాగా మరొకరు తాడేపల్లి పట్టణం, డోలాస్ నగర్‌కు చెందిన మెరుగుపాల ఆశిష్. జెస్సిరాజ్.. సోలో డాన్స్, కపుల్ డాన్స్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు, పెయిర్ స్కేటింగ్లో రజతం, ఇన్ లైన్ ఫ్రీ స్టైల్‌లో కాంశ్య పతకాలు సాధించి దేశపతకాన్ని రెపరెపలాడించింది. జెస్సి రాజ్‌కు ఏషియన్ ఆర్టిస్ట్ స్కేటింగ్ చైర్మన్ అలెక్స్ వాంగ్ గోల్డ్ మెడల్స్‌ను అందజేశారు. తాడేపల్లికి చెందిన ఆశిష్... ఫ్రీ స్టయిల్, ఇన్‌లైన్, సోలో డాన్స్ విభాగాల్లో రెండో స్థానంలో నిలిచి రజత పతకాలు సాధించాడు. ఆశిష్‌కు కోచ్ పి.సత్యనారాయణ, చిట్టిబాబు, రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి పి.థామస్, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనీలిమ, పి.శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

విఎంసిలో రూ.30 కోట్ల పన్ను బకాయి వసూలు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీలో చివరి రోజున సోమవారం సాయంత్రం 6 గంటల వరకు రూ.6 కోట్లు వసూలయ్యాయని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీ ప్రకటించినప్పటి నుండి చివరి రోజు వరకు మొత్తం రూ.30 కోట్లు వసూలైనట్లు తెలిపారు.

పేదలకు ఇళ్లపట్టాలు, స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు మంత్రి నారాలోకేష్ దాదాపు 20వేల మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికల తరువాత 5600 మందికి ఇస్తామని అవి కూడా ఇంతవరకు ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పాశం రామారావు విమర్శించారు. టిడిపి కూటమి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని, మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకొని నివాసముంటున్న పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పాశం రామారావు డిమాండ్‌చేశారు. సోమవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ విస్తృత సమావేశం సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతు పది నెలలు కావస్తున్నా మంగళగిరి నియోజకవర్గంలో ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని, ఇటీవల 5600 మందికి పట్టాలిస్తామని చెప్పి అవి కూడా ఇవ్వలే దని విమర్శించారు.

ముగ్గురు గంజాయి విక్రేతలు అరెస్టు

మూడు కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి- తాడేపల్లి: గంజాయిని విక్రయించే ముగ్గుర్ని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి వద్ద నుండి 3 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు, ఎస్ఐ జె.శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురం సమీపంలో ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ముత్యాల మనోజ్ కుమార్, ఎస్కే అమీద్‌బాషా, కైలా ప్రవీణ్ గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో మంగళవారం హాజరుపరుస్తామన్నారు.

118వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : ఏ సి సి మెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 118 రోజుకు చేరు కున్నాయి. ఉగాది మరియు రంజాన్ పండగ రోజు కూడా దీక్షాపరులు తమ దీక్షలను కొనసాగించారు. దీక్షలో బి దానయ్య, ఎన్ సుబ్బారావు, సిహెచ్ పిచ్చయ్య , ఏ రామారావు, బి నవనీతం కూర్చున్నారు, దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, కే. ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ సంతోషంగా కొత్త సంవత్సరం ఉగాది సంబరాలు చేసుకుంటుంటే, తాము మాత్రం ప్రభుత్వ చర్యల కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. న్యాయమైన తన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం గురవయ్య, టి నాగేశ్వరరావు, వై యెహెూషువ, బి సూర్యప్రకాష్ రావు, వై రమాదేవి, టీ దుర్గ భవాని, ఎం శివ కుమారి, ఈ సారమ్మ, ఏ విజయశ్రీ, డి సువర్చలాదేవి పాల్గొన్నారు.

'మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు'

సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ వాల్ స్టిక్కర్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు. కరెంట్ చార్జీలు తగ్గించాలని ఆత్మకూరు సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ స్మార్ట్ మీటర్ల వాళ్ళ గృహ వినియోగదారులకు ఏ విధంగా నష్టపోతారో అనేది తెలియజేస్తూ ఇంటింటికి వాల్ స్టిక్కర్లను సిపిఎం నాయకులు అంటించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలో భాగంగా అదానీ కి లాభాలు చేకూర్చడం కోసం రాష్ట్ర ప్రజల మీద స్మార్ట్ మీటర్ భారాన్ని రుద్దుతున్నారని ఈ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు ముందుగానే రీఛార్జ్ చేయించుకోవాలని విద్యుత్ ఎక్కువగా వినియోగించే సమయాల్లో అధిక రేట్లతో ముందుగానే రీచార్జ్ చేయించుకున్న డబ్బులు కట్ అయ్యి సామాన్యుల జేబుకి చిల్లులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం పని చేస్తున్న డిజిటల్ మీటర్లు బాగానే పనిచేస్తుండగా రూ. ఐదువేల ఖరీదు చేసే స్మార్ట్ మీటర్లను రూ. పదివేల రెండువందల అధిక రేట్లతో కొని ఆదానీకి లాభాలు చేకూర్చడానికి తప్ప ప్రజలకు ఎందుకు ఉపయోగపడదని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను వ్యవసాయ పంపుసెట్లకు అమర్చినప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అన్న కూటమి నాయకులు ఈరోజు అధికారానికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన విధానాలనే అమలు చేస్తూ స్మార్ట్ మీటర్లను వాణిజ్య సముదాయాలకు అమరుస్తున్నారని ఇది భవిష్యత్తులో గృహ వినియోగదారులకు కూడా అమర్చటానికి సిద్ధం చేస్తుందన్నారు. ప్రజలు ఈ స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకించాలని లేనియెడల భవిష్యత్తులో పేదలు విద్యుత్‌కి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడ్డం అజయ్ కుమార్ చిట్టేల జనార్ధనరావు గౌరబత్తుల లక్ష్మి,కటివరపు లక్ష్మి, మునగాల సంధ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు- పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి డోర్ పోస్టర్‌ను రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్ సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని విమర్శించారు. ప్రజలపై ట్రూ ఆఫ్ మరియు సర్దుబాటు చార్జీల పేరుతో 15 వేల 485 కోట్లు కూటమి ప్రభుత్వం భారవేసిందని మండిపడ్డా రు. ఎలాంటి విచారణ లేకుండా, ప్రజాభిప్రాయం స్వీకరించకుండా భారాలు మోపటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో మరో కొత్త భారం వినియోగదారుల నెత్తిన పడనుందని హెచ్చరించారు. అందుకే స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈమని రామా రావు, టి బక్కి రెడ్డి, ఆర్వి రాఘ వయ్య, కే రామకృష్ణ, పి గాంధీ సైకం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నసీర్ అహ్మద్‌కు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - తాడేపల్లి

బహు గ్రంథ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నసీర్ అహ్మద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందజేశారు. నసీర్ అహ్మద్ సరికొత్త పుస్తకం భారత స్వాతంత్రోద్యమం - ఆంధ్ర ముస్లిం యోధులు పుస్తకాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ఆయన అందజేశారు. గత 25 సంవత్సరాలుగా తాను కొనసాగిస్తున్న చరిత్ర పుస్తకాల రచన, ప్రచురణ మరియు ప్రసార బాధ్యత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. సావధానంగా విన్న ముఖ్యమంత్రి నసీర్ అహ్మదును అభినందించారు . ప్రముఖ రచయిత నసీర్ అహ్మద్ కు ఉగాది పురస్కారం దక్కటం పట్ల తాడేపల్లికి చెందిన పలువురు ఆయన అభినందనలు తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, తెంపల్లి

టెండరు ప్రకటన

ఆర్‌ఒసి నెం.15/2025 **తేదీ.27-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం తెంపల్లి పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2027 (2 సం॥ కాలం) వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు 29-3-2025వ తేదీన శనివారం ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 02-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి తరఫున అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

వ.నెం	పని వివరము	టెండరు పోస్టులు	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	ప్రజారోగ్య సిబ్బంది (2025-26, 2026-27సం॥)	6	రూ.500/-
2.	నీటి సరఫరా (2025-26, 2026-27సం॥)	2	రూ.500/-
3.	వీధి దీపాల నిర్వహణ (2025-26, 2026-27సం॥)	1	రూ.500/-

నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ కొలుసు శిరీష
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తెంపల్లి.

సం॥ రామెళ్ళ రాజేష్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తెంపల్లి.

సిపిఎం సీనియర్ నాయకురాలు నాగలక్ష్మి మృతి

నాగలక్ష్మి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్‌కు చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు ఎర్రగుంట్ల నాగలక్ష్మి (55) సోమవారం గుండెపోటుతో మరణించారు. చిన్నప్పటి నుంచి ఆమె పార్టీలో పనిచేశారు. పార్టీ కుటుంబం నుంచి రావడంతో ఎర్రజెండా ఎడల అచంచ లమైన విశ్వాసం కలిగి ఉండి ప్రజా సమస్యలపై సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. ముస్తాబాద్ లో జరిగిన అనేక ఉద్యమాల్లో ఆమె పాల్గొన్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మంగళవారం ఆమె భౌతిక కాయానికి గ్రామంలో అంతిమ యాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. నాగలక్ష్మి భౌతిక కాయానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, కష్ణాజిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జీవీ రంగారెడ్డి తదితరులు నివాళులర్పించారు.**ప్రజాశక్తి మోపిదేవి** : సీనియర్ నాయకురాలు నాగలక్ష్మి మరణం సిపిఎంకు తీరని లోటని మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. నాగలక్ష్మి సుదీర్ఘ కాలం పాటు పార్టీ సభ్యురాలుగా ఆశ వర్కర్ల సంఘం నాయకురాలుగా ప్రజానాట్యమండలి గాయనిగా తనదైన శైలితో చెరగని ముద్ర వేశారన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించి అమరులైన నాగలక్ష్మి కి మోపిదేవి మండల కమిటీ సభ్యులు విప్లవ జోహార్లు అర్పించారు

చెక్కు అందిస్తున్న దృశ్యం

గోపాలరక్ష చెక్కు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మరణించిన పాడి రైతు కుటుంబానికి కృష్ణా మిల్క్ యూనియన్ నాయకులు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. మండలంలోని వడ్లమన్నాడులో సంఘ అధ్యక్షులు కొణతం కృష్ణా అధ్యక్షతన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన గోపాల రక్ష పథకం కింద సంఘ పాల ఉత్పత్తిదారురాలైన పాలేటి నాగమణి కి చెక్కును జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ మిల్క్ గుడ్లవల్లేరు మేనేజర్ తోట సత్యనారాయణ, సూపర్వైజర్, పాడే రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలోని నెప్పల్లి గ్రామం లో ఎట్టకేలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంను రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పంతగాని రమేష్ ,ప్రజా పోరాట సమితి అధ్యక్షుడు మువ్వల అన్వేష్ లు ఆవిష్కరించారు. ముందుగా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలు సాధనకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెగ్గెం ప్రసాద్, యువజన నేతలు వడ్డాది ప్రసాద్, కోటి రామనాధ్, హ్యూమన్ రైట్ ప్రతినిధి సుధాకర్, భారీగా అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై ముస్లిముల నిరసన

నిరసన తెలుపుతున్న ముస్లింలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : హనుమాన్ జంక్షన్‌లో హన్ఫి నౌ జవాన్ కమిటీ తరపున సోమవారం కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఏలూరు రోడ్ లోని ఈద్గా వద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్ అనంతరం ర్యాలీగా బయలుదేరి రోడ్డు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మొహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుచుకుంటుందని అన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర్లను స్థానం కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపాలన్నారు. హనుమాన్ జంక్షన్ లోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లో భాగంగా సెలవు దినాల్లో కూడా ఆదివారం, సోమవారం వారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో ఇంటి పన్ను వసూలు నిర్వహించినట్లు కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 70 శాతం ఇంటి పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. ఉగాది,రంజాన్ పండుగలు సెలవు దినాలు అయినప్పటికీ నూరు శాతం ఇంటి, షాపుల పన్నులు వసూళ్లు చేయాలని ఉద్దేశంతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే మండలంలోని ఉలవలపూడి గ్రామంలో ఇంటి పన్నులు నూరు శాతం పూర్తి చేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు సోమవారం తెలిపారు. నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయడంలో గ్రామస్తులు అందిస్తున్న సహకారంతో గత నాలుగేళ్లుగా నూరు శాతం వసూళ్లు చేస్తున్నట్లు సర్పంచ్ కతజ్ఞతలు తెలిపారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : విశ్రాంత ఉపాధ్యాయులు అడపా గురవయ్య, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా రాంబాబు సోదరుల సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. చల్లపల్లిలోని పడమర వీధిలో గల మహబూబ్ సుభాని జెండా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అడపా వెంకట్రామయ్య, నాంచారమ్మ దంపతులు, వారి కుమారుడు బాబురావుల జ్ఞాపకార్థం 45 వేల రూపాయల విలువ కలిగిన రంజాన్ తోఫా కిట్లను 70 నిరుపేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు చలపల్లి సిఐ ఈశ్వరరావు, ఎస్సై సుబ్రహ్మణ్యంలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు అడపా సోదరుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఛాన్ ఖాన్, షేక్ నజీర్, పఠాన్ ఖాదర్, షేక్ యాకూబ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కోనలో భారీగా కోడిపందేలు

- కన్నెత్తి చూడని పోలీసులు

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలంలోని కోన గ్రామంలో ఆదివారం భారీగా కోడిపందాలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా నిర్వహించిన ఈ పందాలకు చుట్టుప్రక్కల వున్న పి టీ పాలెం, పోలాటి తిప్ప,తుమ్మలచెరువు గ్రామాల నుండి అలాగే పట్టణం నుండి వందలాదిమంది పందెం రాయుళ్ళతో గ్రామం జాతరను మరిపించింది. ఇంత జరుగుతున్నా పోలీసులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఏమైనా ప్రత్యేక అనుమతులు ఇచ్చారా ? అని గ్రామస్తులు ముక్కున వేలేసుకున్నారు. ఆదివారం మాత్రం పరిసర గ్రామాలనుండి పదెంరాయుళ్ళు వందలాదిగా వచ్చారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ఊరుచివర వున్న జగనన్న స్థలాలలో పందేలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పందాలు కొనసాగినా పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడలేదని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కోడిపందేలు ఆడుతున్న దృశ్యం

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గుడివాడ : బైక్‌పై వెళ్ళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన అదర్శనగర్ చివారిలోని తట్టివర్రు రోడ్డులో సోమవారం చోటు చేసుకుంది. సేకరించిన వివారల ప్రకారం పోలుకొండ నుండి తట్టివర్రు గోడౌన్‌కి వెళ్తున్న పిడిఎస్ రైస్ లారీ, తట్టివర్రు వైపు నుండి వస్తున్న పట్టణంలోని పాటిమిదకు చెందిన చల్లా పాండురంగరావు(చిన్ననాటు) అనే వ్యక్తిని ఎదురుగా ఢీకొన్నడతో తలకు బలమైన గాయం కావడంతో సంఘటన స్థలంలోనే మతి చెందాడు. దీంతో లారీ డ్రైవర్ పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. మతదేహాని పంచానామ నిర్వహించేందుకు గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సి.ఐ చిన్ని నాగప్రసాద్ తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఉగాది నాడు భార్య గారెలు వండలేదని భర్త పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కుమ్మమూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన మరీ నాగ నాంచారయ్య (49) ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం భార్యను గారెలు వండమని కోరాడు. పూజా కార్యక్రమాలు అయిన తర్వాత వండుతానని భార్య తెలపటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య తీవ్ర గొడవ జరగడంతో నాంచారయ్య పురుగుల మందు తెచ్చుకుని సేవించాడు. చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మతి చెందాడని ఎస్ఐ అవినాష్ తెలిపారు. నాంచారయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడు గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అవినాష్ తెలిపారు.

బెల్టుషాపులు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఇందుపల్లి గ్రామంలో ఎంపిపి పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంతంలో ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం సమర్పించారు. పాఠశాల లకు దగ్గరలో బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, దీని వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని తక్షణమే బెల్ట్ షాపులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సి హెచ్ వెంకటేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-అవనిగడ్డ : క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ ఎస్సై కొప్పిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. అవనిగడ్డలో ఎస్సై మాట్లాడుతూ అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ లలో నష్టపోయిన పలువురు యువకులు ఇటీవల ఆత్మహత్యలు చేసు కున్న విషయాలను గుర్తు చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వా రిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. క్రికెట్ బెట్టింగులపై సమాచారం తెలి సిన వారు తన దష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు.

చెస్‌లో విజేతలైన క్రీడాకారులు

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పోరంకిలోని విజ్ఞాన భారతి హై స్కూల్‌లో ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా అండర్ – 7 చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా విజేతల వివరాలను కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్.ఎం.ఫణి కుమార్ తెలిపారు. ఓపెన్ టోర్నమెంట్ విభాగంలో జరిగిన పోటీలు నాలుగు రౌండ్స్ గా నిర్వహించినట్లు తెలిపారు. బాలుర విభాగంలో అర్హత షేక్, రియనిష్, మొదటి రెండు స్థానాలు సాధించారని తెలిపారు. బాలికల విభాగంలో ప్రీతికా ఇందుపల్లి, మరియం ఖాన్ మొదటి రెండు స్థానాలు సాధించారని తెలిపారు. మొదటి రెండు స్థానాలు సాధించిన వారు రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు స్కూల్ డైరెక్టర్ కెఆర్ ఎస్‌రావు, ఎస్‌ఆర్‌ఆర్. కోచింగ్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ జె.స్నిగ్ధ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న బాబూరావు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి వేసవిలో మూడు నెలల పాటు నిరంతరాయంగా సింగ్‌నగర్ గంగానమ్మ గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేస్తూ ప్రజలకు చల్లటి మంచినీళ్లు అందిస్తున్న లింగారెడ్డి జగ్గారెడ్డిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అభినందించారు. ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించిన బాబూరావు మాట్లాడుతూ జగ్గారెడ్డి తన భార్య లింగారెడ్డి పద్మావతి, అల్లుడు బుద్ధారెడ్డి ఉమా శంకర్ రెడ్డి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు. జగ్గారెడ్డి హోటల్ వర్కర్స్ యూనియన్ సిఐటియులో గతంలో పనిచేశారని ఆనాటి నుండి తన వంతు కర్తవ్యంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసే దానిలో ముందు బాగాన ఉన్నారని ఇటువంటి వ్యక్తులు సమాజంలో కొందరే ఉంటారని తెలిపారు. చలివేంద్రం ప్రారంభానికి ముందు మజ్జిగ, స్వీటు, హాట్, కేకులు ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, పి,కృష్ణమూర్తి, ఎం.నాగార్జున, అవనిగడ్డ పున్నారావు, ఎస్‌కె సలీంముద్దీన్, మురహరి పాల్గొన్నారు.

పంట ధ్వంసం

ప్రజాశక్తి - మైలవరం : ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి కొందరు వ్యక్తులు ఆ పంటను ధ్వంసం చేశారు. దీంతో తాను తీవ్రంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ మేరకు రైతు బొమ్మారెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం భవానీనగర్‌కు సమీపంలో పొలం ఉందని 2012లో తన పేరున రిజిస్ట్రేషన్ అయిందని అప్పటినుంచి ఆ పొలాన్ని సాగు చేస్తున్నానని అన్నాడు. ఈ ఏడాది పొలంలో గుమ్మడిని సాగు చేశానన్నాడు. నాలుగైదు రోజుల్లో గుమ్మడికాయలను కోద్దామనుకున్న సమయంలో రాత్రి సమయంలో వజ్రాల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ట్రాక్టర్‌ను తీసుకొచ్చి పంటను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టానని చిల్లి గవ్వ కూడా రాని పరిస్థితి నెలకొందని వాపోయాడు. దొంగ సంతకాలు సృష్టించి తనను ఇక్కడి నుంచి వెళ్ళగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. ఈ మేరకు మైలవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పంట ధ్వంసం చేసిన ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చామని డ్రైవర్ మాత్రం దొరకలేదని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. రవికుమార్ రెడ్డికి చెందిన భూమినికొంతమంది దొంగ పత్రాలు సృష్టించటంలో రెవెన్యూ అధికారులు సహకారం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిత్ర హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సేవలు

ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని డాక్టర్ కె. దుర్గా నాగరాజు వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహానగరాలకు దీటుగా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో మిత్ర హాస్పిటల్ ప్రారంభమైంది. ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యారావుపేట నరసింహనాయుడు వీధిలో నూతన హాస్పిటల్‌ను ఆదివారం లాంఛనంగా ఆరంభించారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చికిత్సలందించేలా మిత్ర హాస్పిటల్ ను తీర్చిదిద్దారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె.దుర్గా నాగరాజు, యూరాలజిస్ట్ డాక్టర్ సతీష్ మర్రివాడ, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి.విశ్వేశ్వరరావు ఈ హాస్పిటల్‌లో సేవలందిస్తారు. మిత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దీనదయాళన్, స్పైన్ సర్జన్ డాక్టర్ అజోయ్ ప్రసాద్ శెట్టి, యూరాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు చోడిశెట్టి, ఏజీహెచ్ చైర్మన్ డాక్టర్ జి.రమేష్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ పి.చంద్రశేఖరరావు తదితర ప్రముఖులు పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా

ఆస్పత్రిని ప్రారంభించిన డాక్టర్ దుర్గా నాగరాజు, తదితరులు

డాక్టర్ కె. దుర్గా నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని అన్నారు. పారదర్శకంగా రోగ నిర్ధారణ, పరిపూర్ణ వైద్య చికిత్సల ద్వారా అత్యున్నత ఫలితాలు సాధిస్తాని వెల్లడించారు. తమ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అల్పాదాయ వర్గాల వారికి వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహా నగరాలకు దీటుగా అత్యాధునిక ప్రమాణాలతో చికిత్సలందిస్తామని డాక్టర్ దుర్గా నాగరాజు పేర్కొన్నారు.

విజ్ఞాన చిహ్నం ఉగాది

ఉగాది ఉత్సవం, కవితల పోటీలో సిబిఆర్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత చలసాని

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వేల సంవత్సరాల క్రితమే సమున్నతమైన వైజ్ఞానిక దృష్టితో కాలాన్ని సూక్ష్మ విభజన చేసి, మానవ జీవిత ప్రగతికి బాటలు వేసిన పండుగ ఉగాది అని పలువురు వక్తలు అన్నారు. సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ సంయుక్త నిర్వహణలో సోమవారం కెబిఎన్ కాలేజీలో ఉగాది ఉత్సవం, కవితల పోటీల బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిబిఆర్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత చలసాని బలరామయ్య మాట్లాడుతూ తెలుగు వారి ప్రతి పండుగలో ఎంతో విజ్ఞానం దాగి ఉందన్నారు. విశ్వహిందూ పరిషత్ కోశాధ్యక్షులు వి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సుసమాజ సాధన కోసం నిర్దిష్ట లక్ష్యంతో కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. వేద హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వై.శేషసాయి మాట్లాడుతూ యువత మన ప్రాచీన సంప్రదాయాలు తెలుసుకుని ఆచరించాలన్నారు. సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి దుర్భ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ సంఘటనకు భాష ప్రధాన వేదిక అని, సరళమైన కవితల రూపంలో ఉత్సవ శోభను వర్ణిస్తూ జాతీయ స్థాయిలో జరిపిన పోటీలో 200 మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు. పోటీ విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు వివిధ రంగాలలో విశేష కృషి చేసిన లబ్ధ ప్రతిష్టులకు పురస్కారాలు అందజేసారు. సంస్కార భారతి అధ్యక్షుడు డాక్టర్ పివిఎన్ కృష్ణ, సాహిత్య

పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

సంయోజకులు ఎన్.నరసింహారావు పాల్గొన్నారు. ఉదయం ప్రముఖ చిత్రకారుడు అల్లు రాంబాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్యోద్యమం నేపథ్యంలో 30 మంది జాతీయ చిత్ర కారులు వేసిన చిత్రాలతో చిత్ర ప్రదర్శన నిర్వహించారు. రంగస్థల ప్రముఖులు చేగొండి సత్యనారాయణ, మోడి ఆంజనేయులు, సాహితీవేత్త ఆర్. జితేంద్ర కుమార్, నాట్యాచార్యులు ఎ.సంతోష్, సంగీత కళాకారులు బి.విద్యాసాగర్‌ను ఉగాది పురస్కారంతో సత్కరించారు. సంస్కార భారతి కళాకారులు సత్యభామ, నాయకురాలు నాగమ్మ ఏకపాత్రాభినయం, పలు భరత నాట్యాంశాలు ప్రదర్శించారు.

అగ్నిమాపక అధికారి ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజలు కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని ఎడి జి.శ్రీనివాసులు పేర్కొన్నారు. కంచికచర్ల కేంద్ర అగ్ని మాపక అధికారిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న సిద్దినేని ఉమామహేశ్వరరావు సోమవారం కంచికచర్ల ఫైర్‌స్టేషన్‌లో ఉద్యోగ విరమణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల మన్నలను పొంది కలెక్టర్ చే ప్రశంసాపత్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే సేవా పథకం గ్రహీత అవార్డు అందుకున్నారు. 37 సంవత్సరాలుగా అంకుటిత దీక్షతో సేవలందించారన్నారు. కంచికచర్ల అగ్ని మాపక కేంద్రంలో అగ్ని మాపక బండి మరమ్మతులకు గురైనప్పుడు తన సొంత నిధులతో పనులు చేయించారని గుర్తు చేశారు. ఈ

మాట్లాడుతున్న ఎడి జి.శ్రీనివాసులు

కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులు, తన సహోద్యోగులు మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. ఎడి జి.శ్రీనివాసులు డిఎఫ్ఒ ఎవి శంకర్రావు, ఎడిఎఫ్ఒ వినయ్ కుమార్, రిటైర్డు ఎస్ఎఫ్‌లు, ఎస్ఎఫ్‌లు, రిటైర్డు సభ్యులు కంచికచర్ల సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సరస్వతికి నివాళి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మాజీ సర్పంచ్ గద్దె సరస్వతి మృతి తీరని లోటని, గ్రామాభివృద్ధికి, టిడిపికి ఆమె ఎనలేని కృషి చేశారని పలువురు శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కొనియాడారు. కంచికచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు గద్దె హరిబాబు, దివంగత గద్దె ప్రసాద్ తల్లి, స్థానిక మాజీ సర్పంచ్ గద్దె సరస్వతి (పెద్దమ్మాయి) మృతదేహాన్ని సోమవారం విజయవాడ తూర్పు ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి నెట్టెం రఘురాం, పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నివాళులర్పిస్తున్న సామినేని

సర్పంచిగా గ్రామ అభివృద్ధికి, పంచాయితీ ఆర్థిక పరిపుష్టికి ఎంతో కషి చేశారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను సరస్వతి మృతదేహానికి నివాళులర్పించారు. కంచికచర్ల మాజీ ఎంపిపి మల్లెల పుల్లయ్య బాబు, మాజీ జెడ్పిటిసి ఎంపీపీ కోగంటి బాబు, శ్రీరాం సాయిప్రసాద్, ఎఎంసి మాజీ చైర్మన్ కాలవ పెద్దబాబు, తదితరులు సరస్వతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డ్రైఫ్రూట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ముస్లిం సోదరులకు డ్రై ఫ్రూట్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులకు దిగవంత నేత ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ మల్లెల అనంత పద్మనాభరావు తనయుడు మల్లెల శ్రీనివాస్ చౌదరి రంజాన్ కానుక అందజేశారు. కఠిన ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లిమ్ సోదరులకు డ్రై ఫ్రూట్ ప్యాకెట్లను పంపిణి చేసారు. ప్రస్తుతం శ్రీనివాస్ చౌదరి అందుబాటులో లేక పోయినప్పటికి అయన మిత్ర బృందం ద్వారా కానుక అందజేశారు. మల్లెల ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష సేవలు అందిస్తున్న మల్లెల శ్రీనివాస్ చౌదరి సామాజిక బాధ్యతగా ముస్లిమ్ సోదరులకు కానుకలు అందజేశారు.

పులిహోర పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే యాత్రికులకు మారుతి యూత్ ఆధ్వర్యంలో చిలుకూరు వెంకటేశ్వర్లు, మధిర కృష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు.

జగ్గయ్యపేట సిఐ, ఎస్ఐలకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జగ్గయ్యపేట సర్కిల్‌లో 509 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినందుకు జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, రాజులను సిపిఐ నాయకులు సోమవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జయ శ్రీనివాసరావు, ఎ.శివాజీ, ఎం.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...



గన్నవరంలో...

గుడ్లవల్లేరులో...

అవనిగడ్డలో...

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో నెలరోజులపాట కఠోర నిష్టతో ఉపవాసం చేసి ఆదివారం పండుగను ఆనం దోత్సాహాలతో జరుపుకున్నారు. జామియామసీదు, చిన్న మసీదు, దాయరా మసీదుతో పాటు ఇతర మసీదుల్లో ప్రత్యేక పార్ధనలు చేశారు. ఈద్గావద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొని అనంతరం దాయరా మసీదుకు చేరుకుని పెద్దలను స్మరించుకున్నారు. పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఈద్ ముబారక్ అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అబుకలాం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, నగరపంచాయతీ కో-ఆప్షన్ సభ్యుడు ఖలీ ల్, జలీల్, ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్, టీడీపీ నాయకుడు అల్రయాజ్, అనీస్, ఘోరా తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు సోమవారం నిర్వహించారు. కవుతరం, వేమవరం, అంగలూరు, సుబ్బి చెరువు, ఉలవలపూడి, పెంజెంద్ర, డోకిపర్రు, నాగవరం గ్రామాల్లోని మసీదుల వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లింల ఆస్తులకు భంగం కలిగే విధంగా పార్లమెంట్లో చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా ముస్తాబాద్ హైస్కూల్ దగ్గరలోని ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో జామియా మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హసీన్ ఇక్బాల్ సందేశం ఇచ్చారు. జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్, కార్యదర్శి జనాబ్ షేక్ కరిముల్లా . ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ ఉమర్ అలీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లిం మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తోట్లవల్లూరులోని మస్జిద్ లో మత గురువు హస్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధనలో వందలాది మంది పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **ప్రజాశక్తి మొవ్వ** : మండలంలోని బట్లపెనుమర్రు గ్రామ మసీదులో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో రంజాన్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ ముస్లింలందరూ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు, సామూహిక ప్రార్ధన అనంతరం పరస్పరం ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు గురువు మహమ్మద్ యాకుబ్ పాషా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : గుడివాడలోని మసీదుల్లో రంజాన్ ప్రార్ధనల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. స్థానిక మియాఖాన్, నూర్, గుల్జార్ చౌక్, మసీద్- ఏ- మెహ్మామద్దీయ, షాహీ మసీద్, మల్లాయిపాలేంలోని మసీద్- ఏ- మెహ్మామద్దీయ, షాహి మసీద్, కొత్త మల్లాయిపాలేం, ఆటోనగర్‌లలోని మసీదుల్లో మత గురువులు పవిత్ర ఖురాన్ సందేశాన్ని ప్రవచించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ఏడవ వార్డులోని మజీద్ వద్ద ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు శీలం అశ్విని కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి ఈశ్వరరావు ముస్లింలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ వాసవి భవన్ వద్ద జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ వడ్డీ చిరంజీవి కుమార్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మచిలీపట్నం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డంరాజు, వంపుగడవల చౌదరి, పినిశెట్టి వేణు, ఉడుముల బుజ్జి, పినిశెట్టి కుమారి, తోట రాజేష్, ఊచ చంటి పాల్గొన్నారు.

హోమం చేస్తున్న పొట్లూరి బసవరావు దంపతులు

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని కేసరపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకు స్థాపన చేశారు. తొలుత గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం జరిపారు. అనంతరం శ్రీభువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ కమలానంద భారతి స్వామి దివ్య సమక్షంలో పలువురు దంపతులచే వాస్తు హెూమం, సుదర్శన హెూమం, మహా పూర్ణాహుతి సమర్పణ నిర్వహించారు. తొలుత సుముహూర్తంలో నూతన ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా శంకుస్థాపన జరిపారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. మాజీ ఏఎంసీ చైర్మెన్ పొట్లూరి బసవరావు, గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మి మౌనిక, ఎంపీటీసీ సభ్యులు శొంఠి కిషోర్, మరిదు లక్ష్మీదుర్గ, నీటి సంఘం అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి మరీదు రాంబాబు, కోశాధికారి పలగాని నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్లూరి రూ.10 లక్షలు భారీ విరాళం

నూతన ఆలయ నిర్మాణానికి ఏఎంసీ మాజీ చైర్మెన్ పొట్లూరి బసవరావు, విజయలక్ష్మి దంపతులు రూ. 10,00,116, ఆయన కుటుంబ సభ్యులైన జాస్తి సత్యనారాయణ, రజనీకుమారి దంపతులు, చింతల శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు సంయుక్తంగా రూ. 5,01,116 విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు సోమవారం తొలి విడతగా రూ. 10 లక్షలను ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. అదే విధంగా ఆలయ నిర్మాణ కమిటీలోని 15 మంది కలిసి రూ. 15 లక్షలు విరాళం ఇచ్చారు.

రవికుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన పొట్లూరి రవికుమార్‌కు మండలం ముస్లిం మైనార్టీ నాయకు కలిసి శుభాకాంక్షలు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు కోసరాజు బాపయ్య చౌదరి , చంద్రాల చిట్టిబాబు, మండలంలోని ముస్లిం పెద్దలు,సోదరులు పాల్గొన్నారు.

పుట్టలో పాలుపోస్తున్న శర్వానంద్ దంపతులు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో సినీ హీరో శర్వానంద్

ప్రజాశక్తి-మోపిదేవి : రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి సుబ్రమణ్యేశ్వరస్వామిని సోమవారం టాలీవుడ్ హీరో శర్వానంద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సూపరింటీండెంట్ అచ్యుత మధుసూదన్ రావు ఆలయ ప్రధాన అర్చకులు శర్వానంద్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. నాగ పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటం జ్ఞాపికగా అందించారు. మోపిదేవి మండల జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రావి రత్నగిరి, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీరు అందజేత

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తీర గ్రామాలకు తాగునీరు అందించారు. కోడూరు మండలం చింతకోళ్ల, పాలకాయతిప్ప గ్రామాల్లోని ప్రజలకు సోమవారం మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ప్రారంభించిన మండలి ఫౌండేషన్ ద్వారా ఆయా గ్రామాలకు నలభై వేల లీటర్ల తాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు పూతబోయిన కరుణకుమార్ పాల్గొన్నారు.

ప్రవీణ్ మృతిపై విచారించాలని ఆందోళన

ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : పాస్టర్ పగడాల ప్రవీణ్ మతి అనేక అనుమానాలకు తావిస్తుందని మృతి పై సమగ్ర విచారణ జరపాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది. ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మచిలీపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కోనేరు సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన పగడాల ప్రవీణ్ మృతిపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో కొన్ని మత శక్తులు ప్రజల్లో అనైక్యతకు సష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని అలాంటి మతోన్మాద శక్తుల యెడల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రవీణ్ కి సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి సానుభూతి తెలిపారు. కెవిపిఎస్ మండల అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమం లోఎల్ఐసి ఐసీయూ నాయకులు డి వాసు, ఎల్ఐసి ఐసిఆర్ఏ నాయకులు పి నాగయ్య ,సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ జయరావు, మహిళా సంఘం నాయకులు విజయలక్ష్మి, చాందిని ప్రజానాట్య మండలి నాయకులు యువ కిషోర్ పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

మహోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : మండలంలోని మోటూరులో ఈనెల 4వ తేదీ నుంచి జరిగే శ్రీ సీతారామ స్వామి వారి తిరుక్కళ్యాణం ప్రతి ఒక్కరు పాల్గొనాలని లని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు.. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఉత్సవ కమిటీ సభ్యులు డిటిపి నాయకులు వెనిగండ్ల రామకష్ణ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి సీతారామ స్వామి కళ్మాణ మహెూత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకల ఏప్రిల్ 4వ తేదీ నుండి10వ తేదీ వరకు దేవస్థానంలో మహెూత్సవాలు జరుగుతాన్నారు. టిడిపి నాయకులు చేకూరు జగన్‌మోహనరావు, దేవస్థానం కమిటీ సభ్యులు ఆనందాసు వెంకటరమయ్య నాయుడు పాల్గొన్నారు.

ధనయ్యకు అభినందనలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పార్టీ పట్ల అంకిత భావం, క్రమ శిక్షణతో పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయ నడానికి అన్నే ధనయ్య నిదర్శమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. కంకిపాడు ఏఎంసీ చైర్మన్‌గా నియమితుడైన అన్నే ధనయ్య ఆదివారం రాజేంద్ర ప్రసాద్ ను ఉయ్యూరులో మర్యాదపూర్వకంగా కలశారు. ఈసందర్భంగా ధనయ్యకు రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పడవల మధుసూదనరావు, కొండవీటి శివయ్య, చలసాని రాధాకష్ణ తదితరులు రాజేంద్రప్రసాద్ ను కలిసారు.

వంట పాత్రలు బహూకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని చిట్యాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భోజనానికి తయారు చేసేందుకు కావలసిన వంట పాత్రను మక్క పేట గ్రామానికి చెందిన ధారబోయిన వీరబాబు 50 వేల రూపాయల విలువ కలిగిన వంట పాత్రను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివరాం ప్రసాద్ శాస్త్రి సిరికొండ సాయి కృష్ణ మా చార్యులు, చేతుల మీదుగా పాత్రలను ఆలయానికి అందజేశారు.

ఈద్గా ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని మండలంలోని ముక్త్యాల గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఈద్గా ప్రారంభోత్సవంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిమెంట్స్ లిమిటెడ్ రాంప్రసాద్, రవీంద్ర, వర్మ, సర్పంచ్ షేక్ అస్మతూన్, ఉమ్మర్, ప్రసాద్, లక్ష్మ, దాది వెంకట నరసయ్య, కంబాల రవి, పాత లోతు నాగేశ్వరరావు, ముస్లిమ్స్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న 108 సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ అశోక్ బదిలీ అయిన సందర్భంగా జిల్లా ఉద్యోగులందరూ సన్మానించి వీడ్కోలు తెలిపారు. 108 హెచ్ఆర్.బ్రహ్మం, విజయవాడ సిటీ ఒఇ అసమతుల్లా, నందిగామ డివిజన్ ఒఇ అశోక్, బయో మెడికల్ ఇంజనీర్ కృష్ణ, చౌహాన్ ఓజేటి అండ్ సీనియర్ ఇఎంటి, కట్టవరపు కోటేశ్వరరావు, సభాధ్యక్షులు జిల్లా ఉద్యోగుల సంఘం నాయకుడు జిల్లేపల్లి యుగంధర్, జనరల్ సెక్రెటరీ రాఘవులు కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ జెఎఫ్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :
పట్టణ సమీపంలోని విశాఖ స్టీల్ ప్లాంట్‌లో గత 37 సంవత్సరాలుగా విఎస్‌పిజెఎల్ఎం జనరల్ ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఆయన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం వేరువేరుగా పాల్గొని ప్రసాద్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనేని రాధాకృష్ణ, గట్టిడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:
పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల మహాలక్ష్మి ఫైర్ బ్రాండ్ ఎదురుగా జక్కులూరి సురేష్ బాబు, కనపర్తి సత్యంబాబు, మార్కపుడి బాబు, సుభాష్, ప్రభాకర్, రమేష్ బాబు తదితరులు వారి ఆధ్వర్యంలో వేసవికాలం చలివేంద్రాన్ని సోమవారం జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజు ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. వేసవికాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రం కొనసాగించాలని సూచించారు.

ముగ్గుల పోటీ విజేతకు సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :
ఆంధ్రప్రదేశ్ అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచస్థాయి ముగ్గుల పోటీల్లో జగ్గయ్యపేటకు చెందిన మామిడి హర్షిత రెండో బహుమతి రూ.15 లక్షలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, వైసిపి జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వేర్వేరుగా ముక్త్యాల రోడ్డులోని హర్షిత ఇంటికి వెళ్ళి ఆమెను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హర్షిత దంపతులను (హర్షిత, విష్ణు) శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వర్తక సంఘం ప్రతినిధులు కొంకిమళ్ళ మల్లు, రంగాపురం నరసింహ రావు, బిజెపి నాయకులు నోముల రఘు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలని నిరసనలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని వివిధ మసీదులు, ఈద్గాల వద్ద జరిగిన రంజాన్ ప్రార్థనల సందర్భంగా బాబురావు సిపిఎం నేతలు మైనారిటీ సోదరీ, సోదరులకు సోమవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మజ్జిగ పంపిణీ చేశారు. మతసామరస్యం వర్ధిల్లాలి... హిందూ, ముస్లిం, క్రైస్తవ ..భాయి.. భాయి.., వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలంటూ మైనారిటీలతో కలిసి నినదించారు. ఐక్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అన్ని పండుగలలో మతసామరస్యం, ప్రజా సంస్కతి వెల్లివిరియటం మన సంప్రదాయం అని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మతోన్మాద శక్తులు పండుగలను మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి వినియోగించుకుంటున్నారని అన్నారు. మత ఘర్షణలను సష్టిస్తూ విద్వేషాలను పెంచి పోషిస్తున్నారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఈ కుట్రలను తెప్పి కొట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి వక్ఫ్ ఆస్తులను, మైనారిటీల హక్కులను కాపాడుతానని చెబుతూ.. మరోవైపు వక్ఫ్ చట్ట సవరణలకు మద్దతు ఇవ్వటం గర్హనీయమన్నారు. ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని, వక్ఫ్ సవరణలను వ్యతిరేకిం చాలన్నారు. మతసామరస్యాన్ని, ఐక్యతను పరిరక్షించు కోవాలని. ఉమ్మడి పోరాటం సాగించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, టి ప్రవీణ్ , సిహెచ్ .శ్రీనివాస్, ఎస్కె నిజాముద్దీన్, ఎస్‌కె పీర్ సాహెబ్, రసూల్, రషీద్, రాంబాబు, ఎం బాబురావు, స్టీఫెన్ బాబు, కృష్ణమూర్తి, కొండ, నేతలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో జగ్గయ్యపేట వెళ్లే రోడ్ పై కూర్చుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ముస్లింలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ ముస్లింలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తుందని, వక్ఫ్ బోర్డు చట్ట సవరణ చేయాలని చూడటం దుర్మార్గమని ఇటువంటి విధానాలే అవలంబిస్తే ముస్లింల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ రహీం, అబ్దుల్ సుకూర్, దాదా, నాగుల్, బడే మియా, మస్తాన్, ఫయాజ్, సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం పలువురు ముస్లింలు మైలవరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఈద్గా మైదానంలో నమాజ్ అయిన తర్వాత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో మజ్జిగ పంపిణీ చేస్తున్న బాబూరావు

మైలవరంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా నాయకురాలు చింతల లక్ష్మి, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాని, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, రాగాల నాని, అడపా శివ, కష్ణారావు, వీర మహిళలు అనిత, రమ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** పండుగ సందర్భంగా మండల పరిధిలోని మసీదుల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేకువజాము నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లింలు ఆయా మసీదులకు చేరుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలం జుజ్జూరు గ్రామంలోని జామా మసీద్ మతగురువు రాహిల్ రాజా ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **తిరువూరు :** తిరువూరులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరు పుకున్నారు. ఈద్గాహెల్లా ప్రత్యేక నమాజ్ నిర్వ హించి తమ పిత దేవతలను స్మరించుకున్నా రు. వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ నమాజ్ లో పాల్గొన్న ము స్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు. మండలంలోని రాజుగూడెం, అంజనేయపు రం, మునకుళ్ల, గానుగపాడు తదితర గ్రామాల్లో ముస్లింలు పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. **విజయవాడ :** ఎవిజయవాడ, ఇందిరాగాంధీ స్టేడియంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు యన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ముస్లిం సోదరి, సోదరులందరూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. **గంపలగూడెం :** నెల రోజులుగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షను బూనిన ముస్లిం సోదరులు చివరి రోజైన సోమవారం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేకించి, ఊటుకూరులో ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా, రంజాన్ యొక్క విశిష్టత సోదర భావం తదితర అంశాలను గురువులు బోధించారు. **విజయవాడ :** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముస్లీం సోదరులకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 64వడివిజన్ పాత మసీద్, 63వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్ మసీద్ , “58 వ డివిజన్ సింగ్ నగర్ షాధిఖానా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్‌లో పాల్గొన్నారు **జగ్గయ్యపేట :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల ఈద్గాలో ముస్లిం సోదరులతో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం స్వర్ణకారులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ చేశారు. జగ్గయ్యపేట పట్టణం మంగలి బజార్‌లోని జెండా చెట్టు సెంటర్‌లో సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు, చిన్నారులకు స్వీట్స్‌ను జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పంపిణీ చేశారు. పట్టణంలోని మంగలి బజార్‌కు చెందిన షేక్ గఫూర్, షేక్ పాషా ఇటీవల కాలంలో మరణించారనే విషయాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. **కంచికచర్ల :** పెండ్యాల, పరిటాల, కంచికచర్ల, మొగులూరు, గని ఆత్కూరు గ్రామాల్లో గల మసీదులలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని నమాజ్‌లు చేశారు. **మైలవరం :** రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, వెల్వడం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంకొల్లు జమలయ్య, ఏసు, దూరు దాసు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 21వ వార్డులో సుమారు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డును సోమవారం స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఈ రోడ్డు వేసి సుమారు 30 సంవత్సరాలు పూర్తయినందున రోడ్డు సరిగా లేక ఈ వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వార్డు కౌన్సిలర్ శ్రీమతి గెల్లా సంధ్యారాణి కౌన్సిల్ దష్టికి తీసుకురావడంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గెల్లా సంధ్యారాణి, ఇర్రి నరసింహరావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, వార్డు నాయకులు గెల్లా వైకుంఠేశ్వర రావు, పెద్దాపురపు వేణు, పునుగుపాటి పుల్లారావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామములో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ శ్రీమతి వెలగపూడి లక్ష్మణఇందిరా దత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో తెలుగు వారి విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చింతకాయ మండలం నేరేడ గ్రామానికి చెందిన మార్తా నాగయ్య అన్నదానం చేశారు. సాంస్కృక కార్యక్రమాల్లో భాగంగా కోలాటం, స్వామి అమ్మవార్ల వేషధారణలో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

దూపాటి శ్రీదేవికి అభినందన

ప్రజాశక్తి - విజయవాడ : కళలు, సాంస్కృతిక రంగంలో విశేష సేవలు అందించినందుకు ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న ‘దూపాటి శ్రీదేవి’ని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ కళలు సాంస్కృతిక రంగంలో చేసిన సేవలకు, కషికి దూపాటి శ్రీదేవికి లభించిన గౌరవం ప్రశంసనీయమన్నారు.

దాతలకు సత్కారం

ప్రజాశక్తి - వత్సవాయి :
మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయానికి మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఆలయ ధర్మకర్త పాలాది వెంకటరమణ ద్వారా దాతలు 14 క్వింటాలు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను శేష వస్త్రాలతో, ప్రసాదాలతో సత్కరించారు. అమ్మవారి ఆలయ ఎఇఒ తిరుమలేశ్వరావు ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు ఎంపిటిసి సభ్యులు పొందూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా ఉగాది వేడుకలు

అవనిగడ్డలో వేడుకల్లో పాల్గొన్న బుద్ధప్రసాద్, తదితరులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట రామ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో వేద పండితులు గణాపాటి నవుడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రంలోని ఈశ్వర్ డాన్స్ అండ్ మాస్టర్ అకాడమీ కళాకారులు కూచిపూడి డాక్టర్ చింత రవి బాలకృష్ణ శిష్య బందం కళాకారులు అద్భుతమైన నత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ తరపున విజయవాడ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కందుల లక్ష్మీనరసింహ బందం వారిచే సంగీత విభావరి జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సంగీత కళాకారులను కవులను రచయితలను నత్యకారులను క్షర సామ కళాకారులను ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కళా రత్న అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్ట్ భావదేవరపల్లికి చెందిన భోగాది వెంకట రాయుడు ను ఘనంగా సత్కరించారు. **ప్రజాశక్తి-గుడివాడ** : సమాజంలో సాహిత్యం అంతర్భాగమని డిప్యూటీ తహసీల్దార్ కె.రామశివ అన్నారు. స్థానిక ఎన్‌జివో హోమ్‌లో భారతీ సమితి అధ్యక్షా, కార్యదర్శులు డిఆర్‌బి ప్రసాద్, మోకా మాధవరావుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రపాక పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు పద్యకవి శిరోమణి పి.వి.ఎస్.వి రాజకుమారి రచించిన వాణీ శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వి.వి రాఘవాచారి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, ఎండిఓ. వి.వై విష్ణుప్రసాద్, ఎన్జీజివో సెక్రటరీ జె.రాజేంద్రప్రసాద్, సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అంబటిపూడి సుబ్రహ్మణ్యం

2న నిరసనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : మచిలీపట్నంలో ఈనెల రెండో తేదీన జరిగే ఫ్యాప్టో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా చైర్మన్ అంబటిపూడి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో సోమవారం జరిగిన చల్లపల్లి, ఘంటసాల మండలాల ప్రాంతీయ సన్నాహక సమావేశం చల్లపల్లి మండల ఫ్యాప్టో నాయకులు దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. డి ఏ బకాయిలు, పిఆర్సి, ఐ ఆర్ ప్రకటన, కారుణ్య నియామకాలు సిపిఎస్ రద్దు మొదలగు సమస్యల సాధన కొరకు నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు కమ్మిలి రవీంద్ర ప్రసాద్, ఉప్పల నాంచారయ్య, ఎం. శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు పి. రవిబాబు, బి. వాసుదేవరావు, జె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య స్వామికి సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం : నాలుగు దశాబ్దాలు పైగా వీకేఆర్ కళాశాలలో పనిచేసి అభిమానం సంపాదించిన ఆరోగ్య స్వామి అభినందనీయుడని కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘ నాయకులు దేవరపల్లి ఏసుబాబు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గోళ్ళ ఆరోగ్య స్వామిని సోమవారం కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సీనియర్ ఉద్యోగి బాల శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు నవీన్, సిబ్బంది కారె ప్రసాద్, సంతోష్ సన్మానించారు.

నూతన ఆవిష్కరణలు రూపొందించాలి

ప్రజాశక్తి-గన్నవరం : రైతులకు అధిక ఆదాయం చేకూర్చే విధంగా నూతన ఆవిష్కరణలు రూపొందించే దిశగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ శిక్షణ పొందిన యువ వ్యవసాయ పారిశ్రామికవేత్తలను కోరారు. ఉంగుటూరు మండలం లోని స్వర్ణభారత ట్రస్ట్ లో కేంద్ర ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎంటర్ ప్రెనియర్ 45 రోజులపాటు డెవలప్మెంట్ (సీఈడీ), నోడల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, మేనేజ్ సంయుక్త ఆధ్వర్యంలో అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్స్ స్కీం కింద 45 రోజులపాటు వ్యవసాయ పారిశ్రామికవేత్తగా శిక్షణ పొందిన 28 మంది విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ట్రస్టులోని ముప్పవరపు ఫౌండేషన్- విజ్ఞాన వికాస కేంద్రంలో ఆదివారం మాట్లాడారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందు జాగ్రత్తగా వాటర్ ట్యాంకు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మండల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రావు పూజలు చేసి ప్రారంభించారు. ఈ ట్యాంకర్ ద్వారా నియోజకవర్గంలోని తీర గ్రామాలలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున ఆ గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కోదూరు : కోదూరు ప్రధాన సెంటర్లో జనసేన పార్టీ యువ నాయకులు బచ్చు వెంకటేష్ జన్మదిన వేడుకలను సోమవారం కోదూరు మండలం జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామి కవేత్త బచ్చు రాజా, జనసేన పార్టీ కోదూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, కోట రాంబాబు, పూతబోయిన కరుణ కుమార్, కొల్లి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కోదూరు : కోదూరు గ్రామంలో ఉన్న గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి వచ్చిన భక్తులకు కోదూరు మండల వైసీపీ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. సోమవారం వంతెన సెంటర్లో వైసిపి మండల ఉపాధ్యక్షులు బండే నాగ రాజు, నాయకులుమాలే నరేష్, ఆధ్వర్యంలో సుమారు 2000 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు యాధవరెడ్డి సత్యనా రాయణ, మండల అధ్యక్షులు పరిసె మాధవరావు,వెన్నా ప్రసాద్ పాల్గొన్నారు.

సామరస్యం, క్రమశిక్షణకు ప్రతీక రంజాన్ :సత్యబాబు

విజయవాడ : రంజాన్ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ వద్ద చిట్టినగర్ షాహి మసీద్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు సోదరీమణులకు 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. నగర కార్యదర్శి సభ్యులు ఇ.రాజు, వి.సాంబశివరావు, జి.బాల దుర్గారావు, నక చినసురప్ప చిల్లా దుర్గారావు, బి.సూర్యనారాయణ, ఎ.రమేష్, వి.రాంబాబు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ధర్మాన్ని తెలిపే పండుగ ఉగాది

ప్రకృతి ధర్మాన్ని కాపాడుకుందామని, మానవ ధర్మాన్ని పాటించాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా డివిజన్లోని మహంతిపురంలో భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నగర ప్రజలకు విశ్వావస నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూ ప్రకృతి ధర్మాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడే మానవ ధర్మాన్ని పాటించాలని కోరారు. ఉగాది పచ్చడి పంపిణీ చేసిన భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులకు, పాల్గొన్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. యూనియన్ నాయకులు ఏ రమేష్ వి రాంబాబు. ఆవాజ్ నాయకులూ ఎస్ డి భాష సిహెచ్ దుర్గారావు,వి భారతి, లక్ష్మణ. సి.ఎస్ సత్య రావురావు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న బోయి సత్యబాబు

పిల్లల్ని అధికంగా కనాలనడం హాస్యాస్పదం

- పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : ఎక్కువ మంది పిల్లల్ని కనండంటూ ముఖ్యమంత్రి పదే పదే చెప్పడం హాస్యాస్పదమని మాజీ ఎంపీ, పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి అన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో 242 దేశాలుంటే, జనాభా 809 కోట్లగా ఉందని అన్నారు. ఇందులో ఒక్క భారత దేశ జనాభా 144 కోట్లని పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో 18 శాతం జనాభాతో దేశం మొదటి స్థానంలో ఉంటే, ప్రపంచ విస్తీర్ణంలో కేవలం 2.4 శాతమే ఉందని పేర్కొన్నారు. మరి, జనాభాను పెంచాలని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జన సాంద్రత కూడా దేశంలోనే ఎక్కువగా ఉందన్నారు. ప్రపంచ జన సాంద్రత 55 ఉండగా, దేశంలో ఈ సంఖ్య 488 గా ఉందని, చైనాలో 151, అమెరికాలో 38, రష్యాలో 9 మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఉన్న జనాభాకి, ప్రత్యేకించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేవని, మద్యం, డ్రగ్స్‌కు బానిసలై సంఘ వ్యతిరేక శక్తులుగా మారి తల్లిదండ్రులకు భారమవుతున్నారని తెలిపారు. ప్రపంచ దేశ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు అన్న భావన రోజురోజుకూ పెరిగిపోతుందని, అమెరికా, తదితర దేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు ఉద్యోగాలు, ఉపాధి వదులుకొని దేశానికి తిరిగి వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం ఎక్కువగా అయ్యాయని చెప్పారు. ఆకలి, సంతోష సూచికలో అట్టడుగు స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా జపాన్, మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గిపోతూ ఉంటే యువత తగ్గిపోతుందని, వృద్ధులు పెరిగిపోతున్నారని, మనకు ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని సిఎం చెప్పడం సరైంది కాదన్నారు. జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశమన్నారు. ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లని, జన సాంద్రత కూడా 340 మాత్రమేనని తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు వి.గురునాథం, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : కొత్త వేమవరం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కస్తూరి గోపి కుటుంబాన్ని ఆదుకోవాలని వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో గోపి మృతదేహాన్ని సోమవారం వైసిపి నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అప్పులపాలైన కౌలు రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇంకా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నరమనేని వెంకటేష్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నె అప్పారావు, దివ్వల రామారావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
కౌలు రైతు, రైతు సంఘాలు నాయకులు డిమాండ్

కౌలు రైతు గోపి కుటుంబానికి రూ.20 లక్షల మేర నష్టపరిహారం చెల్లించాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు జాను గోటయ్య, తమ్మినేని రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు తమ్మినేని రాంబాబు డిమాండ్ చేశారు. మిర్చి సాగు వేసిన రైతులకు గిట్టుబాటు ధర లేక అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరం మిర్చి సాగుకు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని, కౌలు రూ.50 వేలు, పెట్టుబడి కింద రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేసినా తెగుళ్లబారిన పడి ఆశించిన దిగుబడి రావడంలేదని అన్నారు. దీంతో మిర్చి రైతులు అప్పులపాలవుతున్నారని పేర్కొన్నారు. క్వింటా మిర్చికి రూ.20 వేలు మద్దతు ధర చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

దామోదరకు 'కళారత్న హంస' పురస్కారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న దామోదర గణపతి రావుకు కళా రత్న హంస పురస్కారం లభించింది. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారం అందుకున్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూడా అభినందనలు చెప్పారు. తెలుగు వెలుగు దామోదర గణపతిరావు, తెలుగు ఉపాధ్యాయుడు, అంతర్జాతీయ జానపద గాయకుడుగా గుర్తింపు పొందారు. గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు యస్. రామ్ గోపాల్ గణపతి రావును అభినందించారు.

ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధి లో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ సీనియర్ హిందీ ఉపాధ్యాయిని మంగళగిరి లక్ష్మి సుహాసినిని ఉగాది విశ్వావసు (డిపిర్‌టియు) వారి పురస్కారం వరించింది. వివిధ అంశాల్లో విశిష్ఠ సేవలందించిన ప్రముఖ ఉపాధ్యాయ కవులకు, పండిత ఉత్తములతో పాటు ఆదివారం ఘనంగా సత్కరించారు. డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను, కెజిబివి సెక్రటరీ దేవానంద రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. అనంతరం వారు కొండపల్లి బాలికోన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని మంగళగిరి లక్ష్మి సుహాసిని ని దుశ్శాలువతో ఉగాది పురస్కార జ్ఞాపికలతో సన్మానిస్తూ, ప్రశంసాపత్రం అందజేశారు.



సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ సంస్థల గౌరవాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావుకు...

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణం సత్య కూచిపూడి డాన్స్ అకాడమీ సంస్థల గౌరవ అధ్యక్షులుకు డాక్టర్ పి.శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నాట్యరంగం ఉగాది పురస్కారం 2025కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ గౌరవాన్ని అందిపుచ్చుకుంటున్న గౌరవ అధ్యక్షులకు సత్య కూచిపూడి డాన్స్ అకాడమీ తరపున ప్రొ ఓగిరాల రామకృష్ణారావు అభినందనలు తెలిపారు.

రఘునందన్ కవితకు బహుమతి

ప్రజాశక్తి - తిరువూరు : పాల్వంచ కళా పరిషత్ ఇరు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అంశంపై నిర్వహించిన కవితల పోటీలో తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘు నందన్‌కు బహుమతి లభించింది. తాను రచించిన మనిషి మరణించాడోచ్ అనే కవితకు ప్రోత్సాహక బహుమతి లభించినట్లు రఘునందన్ తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం పాల్వంచలో జరిగే ఉగాది ఉత్సవాల ముగింపు సభలో నగదు బహుమతితో పాటు సత్కారం అందుకోనున్నట్లు చెప్పారు. రఘునందన్‌కు బహుమతి రావడం పట్ల తిరువూరు రచయితల సంఘం అధ్యక్షురాలు ఉయ్యూరు అనసూయ, కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ పీస్ ఫోరం ఆధ్వర్యంలో పాస్టర్ల సమావేశం

విజయవాడ శిఖామణి సెంటర్లో

హెచ్‌బి కాలనీలో (భవానీపురం)

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్రంగా విచారించాలి

క్రైస్తవ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ, నిరసన

విజయవాడ : పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని క్రైస్తవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవాడ శిఖామణి సెంటర్లో క్యాండిల్ తో నిరసన ర్యాలీ నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండి మెడ క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక మైనార్టీలపై జరుగుతున్న దాడులు మతోన్మాదులు హత్యలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని వారు విమర్శించారు. ప్రవీణ్ పగడాల మరణంపై అనేక అనుమానాలు ఉన్నాయి. ఆయన మృతిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయమైన రిపోర్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, గ్లోరియస్ పెంతుకోస్తు చర్చి పాస్టర్ కైకాల జీవన్, ఐపీసీ పెంతెకొస్తు చర్చి జాన్ వెస్లీ, సంఘ కాపరులు క్రాంతికుమార్, పాస్టర్ శామ్యూల్, తదితర క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గంగాధర్, శ్యామ్, కోటేశ్వరావుపాల్గొన్నారు.

భవానీపురం : భవానీపురం హెచ్‌బికాలనీలో యునైటెడ్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హెచ్‌బి కాలనీలోని అన్ని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు. అన్ని సంఘాల్లోని విశ్వాసులు ఈ ప్రదర్శనలో పాల్గొని నిరసన తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి గల కారణాలను విచారించాలని కోరారు.

విజయవాడ అర్బన్ : పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ నిజానిజాలు వెల్లడించాలని పలు క్రైస్తవ సంఘాలకు చెందిన మత పెద్దలు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ పీస్ ఫోరం ఆధ్వర్యంలో బందరు రోడ్డులోని ఒక హోటల్లో కృష్ణ, జిల్లాలోని పలు క్రైస్తవ సంఘాల మత పెద్దలు సమావేశం నిర్వహించారు. ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, ప్రవీణ్ పగడాల మృతిపై అవసరమైతే న్యాయపోరాటం చేసేందుకు సిద్ధమని క్రైస్తవ సంఘాల స్పష్టం చేశారు. సమావేశం అనంతరం ఆల్ ఇండియా దళిత క్రిస్టియన్ పీస్ ఫోరం అధ్యక్షుడు లంకా కరుణాకర్ విలేకరులతో మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ఘోర పరిణామమన్నారు. ప్రవీణ్ ప్రగడాల మృతిపై భిన్నాభిప్రాయాలు, అనుమానాలు ఉన్నాయని చెప్పారు. ప్రవీణ్ ప్రగడాల మృతి యాక్సిడెంట్ అని కొందరు అంటుంటే ఎక్కువమంది హత్య గానే భావిస్తున్నారన్నారు. ఈ తరుణంలో క్రైస్తవులు తమని తాము కాపాడుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయన్నారు. రాష్ట్రంలో 679 మండల లు ఉన్నాయి..1000 పోలీస్ స్టేషన్ లు ఉన్నాయని, క్రైస్తవులపై ఎవరైనా దాడి చేస్తే సమీపంలోని పీఎస్‌లో ఫిర్యాదు చెయ్యాలన్నారు.ఈ సమావేశంలో మన్న మినిస్ట్రీస్ అధినేత బిషప్ పి.స్పర్జన్ రాజు, పాస్టర్ వేశపోగు జాన్ భాస్కరరావు, సింపని గాస్పల్ అధినేత గాయకులు ఏఆర్ స్టీఫెన్ సన్, సువార్త ఛానల్ అధినేత పాస్టర్ చాట్ల లూథర్ ప్రశాంత్, పాస్టర్ యమ్ రవికుమార్, పాస్టర్ ఎం.మ్యాత్యుస్ పలువురు పాస్టర్లు మత విశ్వాసులు పాల్గొన్నారు

ఘనంగా ఉగాది ఉత్సవ్-2025

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు విద్యుత్ కేంద్రంలోని ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం: స్థానిక ఏ కాలనీ గ్రౌండ్స్ లో నిర్వహించిన ఉగాది వేడుకలు ఆద్యంతం ఆహ్లాద వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, మ్యాజిక్ షో హైలైట్ గా నిలిచాయి. ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్ దత్, జనరల్ సెక్రటరీ ప్రతాప్, అసోసియేషన్ సభ్యులు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

2న ధర్నా చౌక్ వద్ద నిరసన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఏప్రిల్ 2న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేస్తున్నట్టు ఫ్యాప్టో జిల్లా చైర్మన్, సెక్రటరీ జనరల్ అలవాల సుందరయ్య, డాక్టర్ ఇంటి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సుందరయ్య మాట్లాడుతూ 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి, వెంటనే పిఆర్‌సి కమిషనర్ నియామకం చేయాలన్నారు. ఈ లోగా 3 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి అని, కోవిడ్ కాలం నుండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల వారసులకు కారుణ్యనియామకాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జిల్లా సెక్రటరీ జనరల్ శ యింటి రాజు మాట్లాడుతూ డిఎస్సీ 2003 వారికి మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ వర్తింప చేయాలన్నారు. ఉద్యోగులకు ఇంకా పెండింగ్ లో ఉన్న సరేండర్ లీవ్స్ బకాయిలు , గ్రాట్యుటీ , డీ.ఏ, పి ఆర్.సి బకాయిలు విడుదల చేయాలి అని డిమాండ్. చేశారు. ఈ సమస్యల సాధన కోసం రాష్ట్ర ఫాప్టో పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో నిర్ణయించినట్లు తెలిపారు.

నోటీసులిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఆక్రమణదారులకు నోటీసులు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని పొందుగల రోడ్డు గుర్రం చెరువు కట్ట వద్ద కాలువ కట్టను ఆక్రమించుకొని కొంతమంది ఇటీవల నిర్మాణాలు చేపట్టారు. స్పందించిన రెవెన్యూ పంచాయతీ అధికారులు కొలతలు వేసి కాలువ కట్ట ఆక్రమణకు గురైందని గుర్తించి మార్కింగ్ ఇచ్చారు. ఆదివారం పంచాయతీ కార్యదర్శి రఫీ ఆధ్వర్యంలో ఆరుగురు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు. నాలుగు రోజుల్లో ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించాలని లేనిపక్షంలో తామే పడగొట్టాల్సి ఉంటుందని రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఉమామహేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్యకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - వన్ టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ-దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల సందర్భంగా సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వేడుకలలో ఈ పురస్కారాన్ని గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. అన్నవరపు బ్రహ్మయ్య దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా పత్రికా రంగంలో వివిధ హోదాలో పని చేయడమే కాకుండా 12 గ్రంథాలను రచించారు. అనేక గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఎస్కే జోషి రాసిన ఎకో టి కాలింగ్ అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని సుపరిపాలన పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు. వీరికి గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వారి కీర్తి పురస్కారం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు విశిష్ట సేవా పురస్కారం, తెలుగు మరియు సాంస్కృత అకాడమీ మాతభాషా దినోత్సవం తెలుగు పురస్కారం వంటి అనేక అవార్డులు పురస్కారాలు అందుకున్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.